మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- కొత్తపల్లికి చెందిన 150 మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ రూరల్, నవంబర్ 14 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నా రు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 150 మం దికి పైగా యువకులు, మహిళలు నల్లగొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలో నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నల్లగొండ వైస్ఎంపీపీ జిల్లాపల్లి పరమేశ్, సర్పంచ్ రొమ్ముల నాగయ్య, డాక్టర్ సుహాన్, నాగరాజు, నక్క వెంకన్న పాల్గొన్నారు.

కొత్తపల్లికి వివిధ పార్టీల యువకులు, మహిళలను గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వాహనం తనిఖీ

తిప్పర్తి, నవంబర్14: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తిప్పర్తి మండల కేంద్రం రైల్వేస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పాయింట్ వద్ద మంగళవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వాహ నాన్ని పోలీసులు తనిఖీ చేశారు. మిర్యాలగూడలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరై తిరిగి నల్లగొండకు వస్తుండగా తనిఖీ చేశారు. శాసన మండలి చైర్మన్ హోదాలో ఉన్నప్పటికీ తన వాహన తనిఖీకి ఆయన పూర్తి సహకారం అందించారు.

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వాహనం తనిఖీ చేస్తున్న పోలీసులు

హోరాహోరీగా క్రీడా పోటీలు

రామగిరి, నవంబర్ 14: నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్(ఐసీటీ) పోటీల్లో భాగంగా బాక్సింగ్ (స్త్రీ, పురుషుల) జుడో(పురుషుల) రెజ్లింగ్-కుస్తీ(స్త్రీ) పోటీలు, వర్సిటీ జట్టు ఎంపిక మంగళవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు అధ్వర్యంలో నిర్వహించారు. ఎంజీయూ పాలకమండలి సభ్యుడు, వర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.మురళి, డాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌జీ కళాశాల పీడీ కడారి మల్లేశ్, ఆయా విభాగాల కోచులు, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ ఆకుల రవి

వర్సిటీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు..

- జుడో (పురుషులు): బి.నవీన్, ఎండీ.జాకీర్, పూర్ణచందర్, కె.దేవదాస్, ఎస్.అఖిల్, వి.సుమంత్ ఉన్నారు.
- రెజ్లింగ్‌లో(స్త్రీ): ఆర్.శ్రావణి, ఎస్‌కే.రఫీయా, కే.సరిత, పి.పావని, జి.మౌనిక, అక్షయ, జె.హిందూజా, బి.హిందూ, ఎండీ. అజీయాబేగం, ఎ.కృష్ణవేణి
- బాక్సింగ్ (పురుషులు) :ఎం.వినయ్, ఎం.ముకేశ్, వినయ్‌కుమార్, ఎస్.నీరజ్, ఎండీ,జాకీర్, బి.హరీశ్, వి.వంశీకృష్ణ, ఎం.ప్రణయ్‌కుమార్, ఎ.వంశీకృష్ణ, ఎండీ.అబ్దుల్‌మతీన్, ఎండీ.సిద్దకీ అలీ, వి.అబీరాం
- బాక్సింగ్ (మహిళలు): డి.హర్షిత షర్మీ, కె..అంజలి, డి.చైతన్యభవాని, కె.మేఘన, వి.సంధ్య, బి.అఖిల, ఎన్.మాధురి, బి.లక్ష్మీప్రసన్న, ఎన్.రాజేశ్వరి, బి.హిందూ, ఆర్.మౌనిక పాల్గొన్నారు.

నల్లగొండ అభివృద్ధికి భూపాల్‌రెడ్డిని గెలిపించండి

- బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రావు

నీలగిరి, నవంబర్14: నల్లగొండ నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలోని 19వ వార్డులో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కంచర్ల భూపాల్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొంగరి సతీశ్, కందుల విజయ్‌కుమార్,యాట వీరారెడ్డి, కె.యాదయ్య, గొంగిడి రాములు, వి.నర్సయ్య, నిమ్మనగోటి శ్రీనివాస్, సంపత్, ఆంజనేయులు, నిమ్మనగోటి ప్రసన్న, రజిత, పి.కవిత, రాణి ఉన్నారు.



నల్లగొండ 19వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రావు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- గౌడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మాదగోని కృష్ణగౌడ్

రామగిరి, నవంబర్ 14: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని గౌడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మాదగోని కృష్ణగౌడ్ అన్నారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 ఏండ్లుగా జరగని అభివృద్ధి రెండేండ్లలోనే ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెదిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకవచ్చిందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె జగాల్‌రెడ్డి, పెరికె యాదగిరి, ఎంఎన్ రాజుగౌడ్ తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాదగోని కృష్ణగౌడ్

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి

బాలసదనం బాలలకు అవార్డులు అందజేస్తున్న ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి

నీలగిరి, నవంబర్ 14 : బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సదుపాయాలు సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని ఐసీడీఎస్ పీడీ రూపీ కృష్ణవేణి అన్నారు. మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాలసదనం శిశుగృహంలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న బాలికలకు ఎలాంటి అర్హత పరీక్షలు లేకుండా పాలిటెక్నికల్ కోర్సులలో ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ చింత కృష్ణ , సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీలగిరి : పండిట్ జవహల్ నెహ్రూ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లాలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా షేర్‌బంగ్లా, రామగిరి, ఎస్ఎల్ఎన్ కాలనీలో, రవీంద్రనగర్, శివాజీనగర్, రహమాన్ నగర్ అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులు జాతీయ నాయకులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంపి ణీ చేశారు కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ ఉమారాణి అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, తల్లిదండ్రులు ఉన్నారు.

నల్లగొండలోని లిటిల్ స్కాలర్స్ స్కూల్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు

న్యూస్ స్కూల్‌లో..

రామగిరి: నల్లగొండ యాటకన్నరెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో వ్యవహర్త గంట్ల అనంతరెడ్డి, ప్రిన్సిపాల్ అల్లుబెల్లి తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

లిటిల్ స్కాలర్ స్కూల్‌లో..

నల్లగొండ పట్టణంలోని లిటిల్ స్కాలర్ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేష ధారణలతో ఆకట్టుకున్నారు. పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని

విద్యార్థులకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ విద్యావేత్త, ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య ఉపాధ్యక్షుడు ఎంవీ.గోనారెడ్డి తెలిపారు. భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నల్లగొండలోని ఎన్‌జీ కళాశాలలలో నిర్వహించిన వేడుకలు, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎ.దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ మునీరొద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

153 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు

నీలగిరి, నవంబర్ 14 : జిల్లా జైలులో మంగళవారం జిల్లా జైలులో సాధి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఖైదీలకు సమీకృత సిఫిలిస్, హెచ్ఐవీ, టీబీ, హైపటైటీస్ బీ,సీ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో 153 మంది ఖైదీలకు పరీక్షలు నిర్వహించగా మూడు హెచ్ఐవీ, మూడు సిఫిలీస్, హైపటైటీస్ బీ ఒకటి గుర్తించారు. ఐదుగురు టీబీ అనుమానిత వ్యాధి గ్రస్తులుగా గుర్తించడంతో వారి తెమడ పరీక్షలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ దేవ్లానాయక్, జైలర్లు జనార్దన్‌రెడ్డి, అనిల్‌కుమార్, డిప్యూటీ జైలర్లు సంపత్, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ బోర్డు సూపర్‌వైజర్ డా.శ్రీహరి, అదిత్య, జైలు వైద్యాధికారి హరీశ్, సాధి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, ఐసీటీసీ, టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

మధు మేహ నియంత్రణపై అవగాహన

నీలగిరి, నవంబర్ 14: ప్రపంచ మధు మేహ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్‌జీ కళాశాలో వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఏసీహెచ్ పుల్లారావు మాట్లాడుతూ మధు మేహ నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలన్నారుజ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా ఆధ్యక్షురాలు డా.అనితరాణి, డాక్టర్లు మూర్తి, సుబ్బారావు, రాజిరెడ్డి, కేవీ ప్రసాద్, వాకర్స్ కట్టా వెంకట్ రెడ్డి, సామ సంజీవరెడ్డి, పసల శౌరయ్య, నిమ్మల భీమార్జున్‌రెడ్డి, పరమాత్మ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

కేతేపల్లి, నవంబర్ 14 : మండల కేంద్రానికి పలువురు గౌడ సంఘం నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లా డుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పరిపాలన చేస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాందాసు సురేశ్, సతీశ్, పవన్ కళ్యాణ్, సాయి ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, నాయకులు టి.వెంకన్నగౌడ్, పాపయ్య, ప్రభాకర్, సురేశ్, నరేశ్, సైదులు, మహేశ్, నవీన్ ఉన్నారు.

బీఆర్ఎస్ చేరిన వారితో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి